

సంక్షేమమే కాదు.. అభివృద్ధికీ పెద్దపీట


నరసాపురంలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమంతో పాటు అభివృద్ధికీ పెద్దపీట వేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక 29వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను, రూ.5 లక్షలు మున్సిపల్ జనరల్ ఫండ్స్‌తో నిర్మించిన కల్వర్టు, రూ.9 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిపై మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ సిర్రా కాంతమ్మ, కోఆప్షన్ సభ్యుడు వైకేఎస్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం

మొగల్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మంగళవారం రామన్నపాలెం సచివాలయం – 2 పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. శిబిరంలో చిన్న పిల్లలు, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్‌కు చెందిన వైద్యులతో పాటు మొగల్తూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది రోగులకు సేవలందించారు. సర్పంచ్ బందెల ఎలీషా, జెడ్పీటీసీలు గుబ్బల రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, ఎంపీటీసీలు ఆకన దుర్గాదొర బాబు, అయితం ధనలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అపర భగీరథులు సీఎం జగన్

మొగల్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అపర భగీరథునిగా పేరు గాంచారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. రామన్నపాలెంలో జల్ జీవన్ మిషన్ నిధులు రూ.85 లక్షలతో చేపట్టిన పైప్‌లైన్ విస్తరణ పనులకు భూమిపూజ చేసి మాట్లాడారు. సర్పంచ్ బందెల ఎలీషా, లోకం నాని, ఎంపీటీసీ ఆకన దొరబాబు, అయితం ధనలక్ష్మి, జెడ్పీటీసీలు తిరుమాని బాపూజీ, గుబ్బల రాధాకృష్ణ, వైఎస్ ఎంపీపీ కైలా సుబ్బారావు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తి మరువలేనిది


రామన్నపాలెంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి మరువలేనిదని చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం రామన్నపాలెం పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో జరిగిన అంబేద్కర్ సంఘీభావ సభలో మాట్లాడారు. జెడ్పీటీసీలు తిరుమాని బాపూజీ, గుబ్బల రాధాకృష్ణ, సర్పంచ్ ఎలీషా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే మహిళా సాధికారత


పాలకొల్లులో స్త్రీ శక్తి భవనాన్ని ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు, గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో మహిళల ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చి వారి జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పాలకొల్లు మునిసిపల్ కార్యాలయ ఆవరణలో రూ.50 లక్షలతో నిర్మించిన పట్టణ మహిళా సమాఖ్య భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌కు మహిళలు అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు అండగా నిలిచే వ్యక్తి సీఎం జగన్ అన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, పార్టీ పట్టణాధ్యక్షుడు చందక సత్తిబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ తదితరులు మాట్లాడారు. జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్యవంతమైన సమాజం

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసమే ప్రతి గ్రామంలోనూ జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. మంగళవారం ఆయన పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు 482 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి గోపి పూలమాల వేసి సామాజిక సంతకాల సేకరణ ప్రారంభించారు. సర్పంచ్ కావలి లక్ష్మీకుమారి టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబు, సొసైటీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైస్ ఎంపీపీ పడవల సునీల్ బాబు, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, పార్టీ గౌరవాధ్యక్షుడు ఎం.మైఖేల్‌రాజు, యూత్ జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం చైర్మన్ కావలి శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు తండా ఇస్సాక్‌రాజు, పిల్లి శ్యామ్, దేవ జోసఫ్ పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

పెనుగొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని ఆచంట సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. కొడమంచిలి రైతు కమ్యూనిటీ భవనం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

పాలకొల్లులో పెరిగిన వైద్య సదుపాయాలు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో ప్రజలకు చిన్న చిన్న అనారోగ్య సమస్యలు వస్తే పట్టణంలోనే వైద్య సదుపాయం ఉండేది. అదే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే విజయవాడ, రాజమండ్రి, గుంటూరు, హైదరాబాద్, మద్రాసు వెళ్లాల్సి వచ్చేది. అలాగే దాదాపుగా అన్ని రోగాలకు ఒకే వైద్యుని వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. నేడు మారుతున్న టెక్నాలజీతో ప్రతి వ్యాధికి ఒక ప్రత్యేక వైద్యుడు అందుబాటులోకి రావడం ఒక రకంగా శుభపరిణామమనే చెప్పాలి. అతి పెద్ద సమస్య వస్తే తప్ప దాదాపు 80 శాతం వైద్యం ఇక్కడే అందుతోంది. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండటంతో శివార్లలో అనేక ప్రైవేటు ఆసుపత్రులు నిర్మాణాలు చేస్తున్నారు. వైద్యులు కూడా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ రోగులకు వైద్య సేవలందిస్తున్నారు. పట్టణ పరిసర ప్రాంతాలే కాకుండా ఆచంట, నరసాపురం, తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గ ప్రాంతాల నుంచి వైద్య చికిత్సల నిమిత్తం ప్రజలు ఇక్కడకు వస్తుంటారు. పట్టణంలో సుమారు 26 ప్రైవేటు ఆసుపత్రులు వైద్య సేవలను అందిస్తున్నాయి. ఎంఎస్, ఎండీ, గైనెకాలజిస్ట్, ఆర్థో, న్యూరో, పీడియాట్రిషన్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, గుండె సంబంధిత వ్యాధులకు పట్టణంలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. మోకాలు మార్పిడులు కూడా పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన సంఘటనలు ఉండటం గమనార్హం. గతంలో 24 గంటల కడుపు నొప్పి వచ్చినా భీమవరం, రాజమండ్రి వెళ్లాల్సి వచ్చేది. నేడు పాలకొల్లు పట్టణంలో ఆ పరిస్థితి లేకుండా ఆధునిక వైద్య సదుపాయం ఇక్కడే అందుబాటులో ఉండటం పట్టణ పరిసర, సుదూర ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోంది.

అందుబాటులో ఆధునిక వైద్యం

స్థానిక వైద్యులు డాక్టర్ జీఎల్ రాజశేఖర్, డాక్టర్ జి.స్పందన, డాక్టర్ గనిశెట్టి గోపాలరావు, డాక్టర్ జగ్గురోతు స్వరూప్, డాక్టర్ మల్లుల జ్ఞానేశ్వరి తదితరులు మాట్లాడుతూ ఆచంట, నరసాపురం, రాజోలు ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చి వైద్యం పొందేలా పాలకొల్లు పట్టణంలో సౌకర్యాలు మెరుగుపడ్డాయని వివరించారు. ఎంఎస్, ఎండీ, గైనకాలజీ, ఆర్థో, న్యూరో, పీడియాట్రిషన్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, గుండె సంబంధిత వ్యాధులకు పట్టణంలో ఆధునిక వసేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. రోగులు వ్యయప్రయాసలకోర్చి దూర ప్రాంతాలకు వెళ్లకుండా పాలకొల్లు పట్టణంలోనే ఆధునిక వైద్యసేవలను పొందాలని కోరారు. సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



అంబేద్కర్ స్మృతివనంతో పర్యాటకాభివృద్ధి

పాలకొల్లు అర్బన్: విజయవాడలో రూ.428 కోట్లతో 22 ఎకరాల్లో అంబేద్కర్ స్మృతివనంతో పాటు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయడం ద్వారా రాజ్యాంగ నిర్మాతకు గౌరవం కల్పించారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. పాలకొల్లులోని అచ్చుగట్లపాలెం సచివాలయం వద్ద మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సామాజిక సంతకాల సేకరణలో భాగంగా ఆయన సంతకం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బీవీఆర్ శేషాద్రి, మున్సిపల్ డీఈ రాజ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే పితాని ఆరోపణలు

పెనుమంట్ర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుపై నిరాధారమైన అవినీతి ఆరోపణలు చేస్తున్న మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తన 15 ఏళ్ల పాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టీడీపీ పాలనలో సెంటు భూమి కూడా పేదలకు ఇప్పించలేని పితాని పెనుమంట్ర మండలంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా అత్తిలి ఎమ్మెల్యేగా శ్రీరంగనాథరాజు ఇప్పించిన పట్టాలను సైతం తారుమారు చేసి లబ్ధిదారులను దోచుకున్న విషయం ప్రజలకు తెలియంది కాదని ఆమె విమర్శించారు. ఆపదలో ఉన్న పేదలకు తన సొంత డబ్బులతో ఆదుకుంటున్న రంగనాథరాజుపై అవినీతి ఆరోపణలు చేయడం పితాని ఓర్వలేనితనానికి నిదర్శనమన్నారు.



















